లోక రక్షణార్థం క్రీస్తు జననం

జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రధానంగా ప్రతి చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు మాట్లాడుతూ.. లోక రక్షణార్థం క్రీస్తు జన్మించాడన్నారు. ఏసుప్రభు నడిపిన మార్గం, బోధించిన బోధనలు కోట్లాది మంది ప్రజలకు ఆదర్శనీయం అయ్యాయని తెలుపుతూ పాప భారాన్ని మోస్తున్న మానవులకు పాప బంధాల నుంచి విముక్తి కలిగించి పునీతులుగా చేయడానికి స్వయంగా దేవుడే మానవ రూపంలో భూలోకంలోకి అడుగు పెట్టిన రోజే ప్రజలంతా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని వివరించారు. - సాక్షి నెట్‌వర్క్


కేసముద్రం: క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, తదితరులు


చిన్నగూడూరు: విస్సంపల్లి చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


మహబూబాబాద్ రూరల్: దుస్తులు పంపిణీ చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ


మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న జడ్జి చంద్రశేఖరప్రసాద్, ఎమ్మెల్యే మురళీనాయక్


కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెంలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


మహబూబాబాద్ రూరల్: బ్లెస్డ్ చర్చిలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు


కురవి: కేక్ కట్ చేసి సంబురాలు..


దంతాలపల్లి: జేసీఎం చర్చిలో..


గార్ల: ఆర్‌సీఎం చర్చిలో మాట్లాడుతున్న ఫాదర్


నెల్లికుదురు: దుప్పట్లు, గిఫ్టులు అందిస్తున్న నాయకులు


బయ్యారం: వేడుకల్లో పాల్గొన్న క్రిస్టియన్లు


నర్సింహులపేట: కౌసల్యదేవిపల్లిలో..


తొర్రూరు రూరల్: అరిపిరాలలో..


తొర్రూరు: చర్చిలో క్రిస్మస్ వేడుకలు..

క్లుప్తంగా

కేజీబీవీ పనులపై కలెక్టర్ ఆరా..

సాక్షి ఎఫెక్ట్..

కొత్తగూడ: కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో నామినేట్ పద్ధతిలో అధికారులు చేస్తున్న పనులపై కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను వివరాలు అడిగినట్లు తెలిసింది. 'అధికారులే కాంట్రాక్టర్లు' అనే శీర్షికన సాక్షిలో ప్రచురితం అయిన కథనానికి కలెక్టర్ స్పందించారు. అధికారులే పనులు చేయడం, ఏశాఖలో లేని విధంగా రూ.28లక్షల పని నామినేట్ పద్ధతిలో చేయడంపై ఆ శాఖ ఉన్నతాధికారులను ఆరా తీసినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన జీఓ ఏమైనా ఉన్నదా అడిగినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ నేరుగా ఆరా తీయడంతో అధికారుల్లో గుబులు మొదలైంది. క్రిస్మస్ సెలవు కావడం తెల్లవారితే ఎవరిపై చర్యలు ఉంటాయోననే చర్చ సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల్లో జరుగుతోంది.

వృద్ధ మహిళలకు దుప్పట్ల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని 16వ వార్డు ఎల్బీజీనగర్ కాలనీలో గల ఏసు క్రీస్తు ప్రార్థన మందిరంలో నిర్వహించిన ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధ మహిళలకు దుప్పట్లు, చిన్నపిల్లలకు కలర్ పెన్సిళ్లు, బుక్స్ పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బానోత్ పద్మసీతారాం, ఎడ్ల వేణు, బానోతు రవికుమార్, రావుల రాజు, పుచ్చకాయల రామకృష్ణ, ఏనుగు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం..

కొత్తగూడ: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేలుబెల్లి గ్రామస్తుడు సుంచ సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. కాలిన గాయాలతో బాధపడుతున్న రజిత విషయం తెలుసుకుని పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందించడంతోపాటు మంత్రితో మాట్లాడి వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్ ఉన్నారు.

గోదారంగనాథుల జన్మదినోత్సవం



మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజల్లో భాగంగా గోదారంగనాథుల జన్మదినోత్సవ వేడుకలను మహబూబాబాద్ పట్టణంలోని మహేశ్వరీ భవనంలో సఖీ మండలి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులను గోదారంగనాథుల వేషధారణలో అలంకరణ చేసి పూజలు చేశారు.

దౌర్జన్యంగా మట్టి తరలింపు



మరిపెడ రూరల్: ఓ రైతు వ్యవసాయ భూమిలో దౌర్జన్యంగా మట్టిని తరలించిన వైనం మరిపెడ మండలం వీరారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు వెంకటేశ్వర్ల కథనం ప్రకారం.. మండలంలోని వీరారం గ్రామానికి చెందిన గంట వెంకటేశ్వర్లు అనే రైతు సర్వే నంబర్ 675 వ్యవసాయ భూమిలో అదే గ్రామానికి చెందిన కార్యదర్శి భూక్య రమేష్ రైతుకు ఎలాంటి సమాచారం లేకుండానే జేసీబీ ద్వారా మట్టిని తరలించాడు. సదనంగా ఉన్న భూమిలో సంబంధిత రైతుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సుమారు 20ట్రాక్టర్ల మట్టిని అక్రమంగా తరలించినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో భూమిలో పెద్ద గుంత ఏర్పడినట్లు బాధిత రైతు విలపించాడు. ఓ ప్రభుత్వం సర్వెంట్ అయి ఉండి ఇంతటి దారుణానికి ఒడిగట్టిన కార్యదర్శి రమేష్ పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రైతు వేడుకుంటున్నాడు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నాడు.

భూమి పూజ

నర్సింహులపేట: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో అయ్యప్ప స్వామి కుటీర నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. అయ్యప్ప భక్తుల ఆర్థిక సహకారాలతో కుటీర నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి రూ. లక్ష ఆర్థికసాయంను చెక్కుగా అందజేశాడు. రెండో ఎంపీటీసీ సభ్యురాలు కాలసాని లలిత దామోదర్‌రెడ్డి రూ.25వేలు, గూడురు కనకం(గురుస్వామి) రూ.50వేలు ప్రకటించాడు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ పాల్గొన్నారు.

అదనపు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

గార్ల: ఈనెల 28 నుంచి కొత్త ప్రభుత్వం గ్రామసభలు పెట్టి ఆరు గ్యారంటీల పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నందున, ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకునేందుకు మండలంలో 3 మాత్రమే ఆధార్ సెంటర్లు ఉన్నందున, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే మరికొన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాస్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

కొత్తగూడ: పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క నేడు మండలంలో పర్యటించనున్నారు. ముందుగా గుంజేడు ముసలమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం కొత్తపల్లి నుంచి టాయి క్రాస్ రోడ్డు వరకు పంచాయతీరాజ్ నిధులతో నిర్మించే డబుల్ రోడ్డు, గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించే గుంజేడు నుంచి చిట్యాల గడ్డ, వేలుబెల్లి నుంచి చింతగట్టు తండా, గోవిందాపురం నుంచి పొగుళ్లపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని మాట్లాడతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ములుగు ఎమ్మెల్యేగా కొత్తగూడ మండలంలోని సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేసిందో అవే సమస్యలు పరిష్కరించాలని స్థానికులు సీతక్కను కోరనున్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


కురవి: ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రాజోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, జిల్లా నాయకుడు బండి శ్రీనివాస్, నాయకులు రాజేందర్‌కుమార్, ఎర్ర నాగేశ్వర్‌రావు, మల్లారెడ్డి, చలపతిరావు, కుర్మ దామోదర్, జనార్దన్‌రెడ్డి, మలిశెట్టి వేణు, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

చిన్నగూడూరు: అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తొలిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్‌కు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలోని ఆకేరు వాగు సమీపంలో ఉన్న గంగమ్మ ఆలయానికి ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చేరుకుని కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లిని దర్శించుకున్నాడు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కమలాకర్ పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు


సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

మహబూబాబాద్ రూరల్: గీతా జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గీతా శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి మిత్రతేజ (మహర్షి విద్యాలయం), రెండో బహుమతి ఆర్.భువన కృష్ణ (వండర్ కిడ్స్ స్కూల్), మూడో బహుమతి పి.రేవంత్ (శ్రీ చైతన్య స్కూల్) సాధించారు. సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి సీహెచ్. పృథ్వీరాజ్ (మహర్షి విద్యాలయం), రెండో బహుమతి డీఎస్ రామానుజాచార్యులు (తెలంగాణ మోడల్ స్కూల్) మరిపెడ, 18 ఏళ్లలోపు సీహెచ్. మిత్రతేజ, జీహెచ్.పృథ్వీరాజ్ ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. 18ఏళ్ల పైబడిన వారిలో సీహెచ్.రాధిక, పి.పద్మ ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. న్యాయ నిర్ణేతలుగా మాలోతు రాములు, బొడ్ల వెంకటయ్య, వీ.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. టీటీడీ కార్యక్రమం నిర్వాహకులు రాంరెడ్డి కృష్ణమూర్తి, వికాస తరంగిణి జిల్లా కోశాధికారి, వాసవి క్లబ్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కొండ్లె వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, లక్ష్మీనారాయణాచార్యులు, రూపిరెడ్డి శ్రీలత విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పెద్దవంగర: అవుతాపురంలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం పాఠశాలలో 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పాఠాలు చెప్పిన గురువులను సత్కరించారు. అనంతరం పాఠశాలకు రూ.10వేల ఫర్నిచర్ బహూకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గంగిశెట్టి రమేష్, పూర్వ విద్యార్థులు వేముల సంతోష్, సోమన్న, మల్లేశం, రాజు, రవి, హరీశ్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శ్రీఅరవింద జూనియర్ కాలేజీకి చెందిన 2000–2002 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు సోమవారం కలుసుకున్నారు. కార్యక్రమంలో పిన్ని రాము, కొండ్రెడ్డి యాకుబ్‌రెడ్డి, రావుల శ్రీనాథ్‌రెడ్డి, కరుణాకర్, రడం దిలీప్, రవి, వర్షగోయల్, సట్ల రమాదేవి, హేమలత, అనిత, భార్గవి, కవిత, మనోహర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గేదెల మృతి

పెద్దవంగర: రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృత్యువాత పడిన ఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి ఎల్లయ్యకు చెందిన రెండు గేదెలను యజమాని వ్యవసాయ క్షేత్రానికి మేత కోసం తీసుకెళ్లాడు. గేదెలు మోత్యా తండా సమీపంలోని రోడ్డు పైకి రాగా గుర్తు తెలియని వాహనం గేదెలను ఢీకొట్టింది. తీవ్ర రక్తస్రావంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.

'పోతుగంటి' ఆశయాలను కొనసాగించాలి

కురవి: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తామపత్ర గ్రహీత పోతుగంటి రామస్వామి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుని పోవాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాపర్తి యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని నేరడ గ్రామంలో సోమవారం రామస్వామి స్వగృహంలో సంతాపసభ నిర్వహించారు. ఈసందర్భంగా రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, చిలుకపల్లి ముత్తిలింగం, నామ పద్మాకర్, ముత్తయ్యచారి, మదనాచారి, జానాబాయి, కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన మంకెన ఉప్పలయ్యకు సంబంధించిన రూ.34వేల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కును స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్‌గౌడ్, బొమ్మకంటి వెంకన్న, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, పండ్లు పంపిణీ

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో గల అమ్మఒడి అనాథ ఆశ్రమంలో అనాథ వృద్ధులకు ఏర్పుల హరీశ్ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు, బియ్యం పంపిణీ చేశాడు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ధర్మారపు పవన్‌కుమార్, తొర్రూరు అడ్వకేట్ తలారి గౌస్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి కృషి

తొర్రూరు: పేదల అభివృద్ధికి బీజేపీ కృషి చేస్తోందని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. వాజ్‌పాయ్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని 1వ వార్డులో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవిబాబు, సురేష్, నవీన్, యాకయ్య, నవీన్ పాల్గొన్నారు.

గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మంలో కలపాలి

గార్ల: గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకుడు గిన్నారపు మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గార్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గార్ల, బయ్యారం మండలాలు ఖమ్మం జిల్లాలో ఉండేవని, కేసీఆర్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో గార్ల, బయ్యారం మండలాలను తీసుకెళ్లి మహబూబాబాద్ జిల్లాలో కలిపిందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గపరంగా గార్ల, బయ్యారం మండలాలు ఇల్లెందు నియోజకవర్గంలో ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలోని కొన్ని మండలాలు వికారాబాద్ జిల్లాలో, కొన్ని మండలాలు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండటాన్ని గమనించిన సీఎం కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఇటీవల అధికారులను ఆదేశించారు. అదే మాదిరిగా గార్ల, బయ్యారం మండలాలను పాత జిల్లా అయిన ఖమ్మంలో కలిపేలా జిల్లా అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు.

అటల్ బిహారి వాజ్‌పేయికి నివాళి


నెహ్రూసెంటర్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


గంగారంలో..

నెహ్రూసెంటర్: భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు యాప సీతయ్య మాట్లాడుతూ.. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వాజ్‌పేయి అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, ప్రభుత్వ ఆస్పత్రి డీసీహెచ్‌ఓ డాక్టర్ వెంకట్రాములు, డాక్టర్ రవీందర్ నాయక్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, నాయకులు బోయినపల్లి లక్ష్మణ్‌రావు, శ్యామ్‌సుందర్‌శర్మ, మొసంగి మురళీ, దార ఇందుభారతి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గంగారం: అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను గంగారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మండల అధ్యక్షుడు జనగాం వెంకన్న ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.

దంతాలపల్లి: అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో గల ప్రజావైద్య శాలలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల ఉప్పలయ్య, మండల ఉపాధ్యక్షుడు అల్లం సాయికుమార్ పాల్గొన్నారు.

అయ్యప్పమాలధారుల ఇరుముడి


శబరిమలకు వెళ్తున్న శంకర్‌నాయక్, తదితరులు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఇరుముడిధారణ కార్యక్రమం నిర్వహించాడు. వారితోపాటు కుమారుడు సూర్యచంద్ర, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మరికొంతమంది స్వాములు ఇరుముడిధారణ జరిగింది. అనంతరం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గద్దె రవి, సీతామహాలక్ష్మి, సౌజన్య, శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, గుగులోత్ బాలునాయక్, మార్నేని శ్రీదేవి, విరఘు, పద్మ కలంత్రి, శ్రీనివాస్, అశోక్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం


ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మనుస్మృతి ప్రతులను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ.. మెజారిటీ ప్రజల హక్కులను మనుస్మృతి కాలరాస్తుందన్నారు. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాటాలు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తన ఉద్యమ తొలినాళ్లలోనే మనుస్మృతిని దహనం చేశారని గుర్తు చేశాడు. హిందుత్వ శక్తులను తుదముట్టించేందుకు బీజేపీని ఎన్నికల్లో ఓడించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మందుల మహేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, హన్మంతు, యాకయ్య, చేపూరి గణేష్, సురేష్, యాకన్న, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.